స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో
తెలంగాణ భేష్
మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్‌టీపీసీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

చందుర్తి: హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన

వేములవాడరూరల్, నవంబర్26:నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ మండలం మారుపాకలో ₹35లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ రోండి రాజు, మండలాధ్యక్షుడు పిల్లి కనుకయ్య ఉన్నారు.

కోనరావుపేట, నవంబర్ 26: ₹కోటీ 30 లక్షలతో మంగళ్లపల్లి నుంచి సుద్దాల ఎక్స్ రోడ్డు వరకు బీటీ రోడ్డు, ₹కోటీ90లక్షలతో కొలనూర్-రామన్నపేట గ్రామాల మధ్యలో బ్రిడ్జి, ₹90లక్షలతో మల్కపేటలో ప్రధాన రోడ్డు నుంచి కట్ట మీద ఉన్న శ్రీకోదండ రామస్వామి ఆలయం వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ డీఈవో భూమేశ్వర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతి రెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, డైరెక్టర్లు మల్లారెడ్డి, నాయిని ప్రభాకర్, నేతలు ఉన్నారు.

చందుర్తి, నవంబర్ 26: మూడపల్లిలో ₹80లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి హైస్కూల్ మధ్యలో హైలెవల్ మంతెన, సనుగుల ఎల్లమ్మ గుడి నుంచి గంగిరెద్దుల కాలనీ వరకు రోడ్డు, మర్రిగడ్డలో ప్లాట్‌ఫామ్ నిర్మాణానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, మండలాధ్యక్షుడు రామస్వామి, నాయకులు, తదితరులు ఉన్నారు.

రుద్రంగి, నవంబర్26: మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ ఒరెపై ₹62లక్షలతో కల్వర్టు, అంబేద్కర్‌చౌరస్తా నుంచి హనుమాన్ ఆలయం మీదుగా ఇందిరాచౌక్ వరకు ₹కోటీ50లక్షలతో సీసీరోడ్డు పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఇక్కడ పీఆర్ ఈఈ భూమేశ్, డీఈ పవణకుమారి, ఎంపీడీవో నటరాజ్, ఏఈ మనోహర్, ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య ఉన్నారు.

రాజన్న సిరిసిల్ల: సిరిసిల్లలోని బీవైనగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త బింగి ఇజ్జగిరి కుటుంబ సభ్యులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, ప్రజాప్రతినిధులు

కేడీసీసీబీకి జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు

ఢిల్లీలో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కేడీసీసీబీ సీఈవో ఎన్ సత్యనారాయణరావు, పక్కన చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

కరీంనగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకుకు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సహకార సదస్సులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సహకార శాఖ మంత్రి, కృష్ణ పాల్, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్, ఇఫ్కో చైర్మన్, సహకార శాఖ కార్యదర్శి దిలీప్ సంఘానియా చేతుల మీదుగా బ్యాంక్ చైర్మన్, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, సీఈవో ఎన్ సత్యనారాయణరావు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ, బ్యాంకు ఉద్యోగులు, సహకార సంఘాల అధ్యక్షులు, ఉద్యోగులు బ్యాంకు పాలకవర్గం సమష్టి కృషి ఫలితంగానే తమ బ్యాంకుకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు వచ్చిందని తెలిపారు. తొమ్మిదేళ్లుగా వరుసగా ఈ అవార్డులు సాధిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేశ్, సీనియర్ సభ్యుడు ఉచ్చిడి మోహన్‌రెడ్డితోపాటు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మొదలైన పనుల జాతర

ఎల్లారెడ్డిపేట, నవంబర్26: పలు గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమం మొదలైనట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. మంగళవారం కోరుట్లపేటలో రూ.90లక్షలతో ఈజీఎస్ ద్వారా చేపట్టిన పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇక్కడ ఏపీవో కొమురయ్య, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, నవంబర్26: మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ కమాన్ వద్ద రైతు మద్దికుంట ఎల్లయ్య భూమిలో పశువుల పాక నిర్మాణానికి అధికారులు భూమిపూజ చేశారు.

యువకుడి మృతి

వేములవాడ రూరల్, నవంబర్ 26: చెక్కపల్లికి చెందిన ఐలవేని శ్రీనివాస్ (25) గ్రామంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ఈ నెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. శ్రీనివాస్ కొడుకు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో గాయాలు

కోనరావుపేట, నవంబర్ 26: మరిమడ్లలో పిచ్చికుక్క దాడి చేయడంతో తోట్ల పరశురాములుకు గాయాలయ్యాయి. పని నిమిత్తం బయటికి వెళ్లి, ఇంటికి తిరిగివస్తుండగా, కుక్క దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. వెంటనే కోనరావుపేట పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించుకున్నట్లు చెప్పాడు.

ఎంపీడీవోను సస్పెండ్ చేయాలి

మాట్లాడుతున్న మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్

గంభీరావుపేట, నవంబర్ 26: గంభీరావుపేట జీపీ జనరల్ ఫండ్‌లో డబ్బులు ఉన్నప్పటికీ.. పెండింగ్ బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవోను సస్పెండ్ చేయాలని మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ డిమాండ్ చేశారు. కోళ్లమద్ది మాజీ సర్పంచ్, గుత్తేదారు ఏనుగు కేశవరావును ఆయన నివాసంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, పెండింగ్ బిల్లుల కోసం కేశవరావు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం దురదృష్టకరమన్నారు. మేజర్ గ్రామపంచాయతీ అదనపు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వెచ్చించిన రూ.13లక్షల బిల్లుల వెంటనే మంజూరు చేయాలన్నారు. బిల్లుల మంజూరుపై రెండు నెలల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారులతో విచారణ చేసి డబ్బులు మంజూరు చేయాలని ఆదేశించినా.. ఎంపీడీవో నిర్లక్ష్యం చేయడమేంటని ప్రశ్నించారు. ఇక్కడ మాజీ సర్పంచులు చాకలి రమేశ్, గున్నాల లక్ష్మణ్, గాండ్ల సుమతి, తాడెపు ఎల్లం, చిట్నేని శ్రీనివాస్‌రావు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్, నవంబర్ 26: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్‌కు చెందిన స్వశక్తి మహిళా గ్రూపు సభ్యురాలు మిర్‌దొడ్డి లక్ష్మి ఆవేదన వ్యక్తంచేసింది. బ్యాంకులో మేనేజర్ మాట్లాడిన తీరుపై మంగళవారం లక్ష్మి మండల కేంద్రంలో విలేకరులకు విన్నవిస్తూ కంటతడి పెట్టింది. ముస్తాబాద్‌లోని వాసవి గ్రూపులో 20ఏండ్లుగా సభ్యురాలుగా ఉన్నానని, గ్రూపులో తీసుకున్న డబ్బులు ఎప్పటికప్పుడు కడుతున్నానని తెలిపింది. గ్రూప్ సభ్యులకు మంజూరైన డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా, తమ వ్యక్తిగత రుణాలు కట్టాలని మేనేజర్ ఇష్టంవచ్చినట్లు అసభ్య పదజాలంతో దూషిస్తూ తిట్టాడని వాపోయింది. మేనేజర్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

మెడికో బైక్ ఢీకొని
డెలివరీ బాయ్ మృతి

కరీంనగర్ రాంనగర్, నవంబర్ 26: కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామానికి చెందిన దుద్దెడ నరేందర్ (34) భగత్ నగర్‌లో అద్దెకు ఉంటున్నాడు. ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం రాత్రి నగునూరు గ్రామంలో ఫుడ్ డెలివరీ చేసి తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా, రాత్రి 11గంటల సమయంలో వెనుకనుంచి వచ్చిన బుల్లెట్ (ఏపీ 40 డీపీ 5394 నంబర్) వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో నరేందర్ కింద పడిపోగా, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్తున్న రాజు, కరుణాకర్ అనే వ్యక్తులు చూసి పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ప్రమాదానికి కారణమైన బుల్లెట్ వాహనం ప్రతిమ హాస్పిటల్‌లో వైద్య విద్యనభ్యసిస్తున్న కామినేని యువ రామచంద్రరావుకు చెందినదిగా గుర్తించారు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు మెడికోపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

ఎగువ మానేరులో
దూకి యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, నవంబర్ 26: నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో మంగళవారం కామారెడ్డి జిల్లా వెల్పుగొండకు చెందిన యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నందగిరి భరత్(31) యువకుడు ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఒడ్డున ఉన్న సెల్ ఫోన్, బట్టలను చూసి కుటుంబ సభ్యులు గుర్తించారు. ప్రాజెక్టులో దూకిన యువకుడి మృతదేహం తేలాల్సి ఉన్నదని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణ పద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎస్.డీ.ఓ.గ్యారేజ్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR రెహెజా మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR పృథ్వి ప్లైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
Cinepolis KARIM CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
Cinepolis DLF డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
INOX జీ.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
INOX ఎం.ఐ.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX పత్వనెక్లిప్ మాల్ - కూకట్‌పల్లి 1.00,7.15
జెమిని ఎ/సి - వరంగల్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని | లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
తిరుమల ఎ/సి - ఖమ్మం | వెంకటేశ్వర - దేవరకొండ | శ్రీనివాస ఎ/సి - వనపర్తి
ఉషాయిన్ ప్యారైడ్జ్ - కరీంనగర్ | పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి | వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
స్పర్శ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటరమణ ఎ/సి - అబిడ్స్ 11.00AM
శ్రీరాములు - మూసాపేట్ 2.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,6.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.15,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 2.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30?2.30,6.30,9.30
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.15
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30?2.30,6.30,9.30
ప్రసాద్ - ఎస్.డీ.ఓ.గ్యారేజ్ 11.25,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,4.45,7.25
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట